విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి


మహిళకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: అమ్మఒడి లాంటి పథకాలను జగనన్న ప్రభుత్వం ప్రవేశ పెట్టింది పేదల పిల్లలు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలనేదే ఆశయమని ఈ దిశగా ఏనాడైన ఏ ప్రభుత్వ పెద్దలైనా ఆలోచన చేశారా అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రజలకు వివరించారు. కారెంపూడి మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామ పరిధిలోని బాలచంద్రానగర్ (పోతురాజు గుట్ట)లో ఎమ్మెల్యే పీఆర్కే శుక్రవారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి ఎమ్మెల్యే పీఆర్కే వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం వారికి చేకూర్చిన లబ్ధిని వివరించారు. వారికున్న సమస్యలను కూడా శ్రద్ధగా విన్నారు. వాటి పరిష్కారానికి అప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలిచ్చారు. విద్యాభివృద్ధి ద్వారానే పేదరిక నిర్మూలన జరుగుతుందని ప్రభుత్వం బలంగా భావించి ఆ దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. పిల్లలందరూ నాణ్యమైన విద్యాభ్యాసం చేసేందుకు తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు. ఒక ఇంటి నుంచి ఒకరు చదువుకుని ఉద్యోగం సాధిస్తే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని ఎమ్మెల్యే పీఆర్కే ప్రజలకు వివరించారు. అందుకే ప్రభుత్వ పాఠశాలలను నాడు - నేడు కింద అభివృద్ధి చేస్తున్నామన్నారు.

పిల్లల చదువు భారం కాకుండా చూడడంతో పాటు పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అదే విధంగా పేదలకు వైద్యం భారం కాకూడదని పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రతి గ్రామంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే వివరించారు. గతంలో పీహెచ్‌సీలకు వెళ్లాల్సి వచ్చేందని ప్రస్తుతం గ్రామంలో క్లినిక్‌లను ఏర్పాటు చేయడంతో పాటు డాక్టర్లు గ్రామాల్లో తిరిగి ఆరోగ్యం బాగాలేని వారి ఇళ్లకు వెళ్లి వైద్యం అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టిందని ఎమ్మెల్యే పీఆర్కే ప్రజలకు వివరించారు. గ్రామ సర్పంచ్ జవ్వాజీ నాగేంద్రం, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, ఎంపీటీసీలు కొంగర ఇందిరాదేవిసుబ్రమణ్యం, గాడిపర్తి రమాదేవిపూర్ణయ్య, మాజీ సర్పంచ్‌లు ఉన్నం ఆదిశేషగిరిరావు, నర్సింగ నాగేశ్వరరావు, బాలచంద్రానగర్ ప్రాంత నాయకులు పెల్లూరి పెద లింగయ్య, పెల్లూరి కోటయ్య, పెల్లూరి బిక్షం, పల్లపాటి శ్యాంసన్, గ్రామ పార్టీ నాయకులు మాచర్ల ఏడుకొండలు, జవ్వాజి బాలరాజు, తోడేటి సుబ్బారావు, చిన్ని, వెన్నపూసల బుల్లెబ్బాయి, మామిడి శేఖర్, మామిడి అన్నారావు, బత్తుల కోటేశ్వరరావు, నాదెండ్ల నాగేశ్వరరావు, మీరాహుస్సేన్, గోగుల రామాంజి, ఉప్పుతోళ్ల అంజి, మెకానిక్ వలి మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి


గడపగ దపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చేసిన మంచి పనుల ద్వారా ప్రజల వద్దకు ధైర్యంగా వెళ్తున్నామని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాదినపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి చేపట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నేరుగా మా ఇళ్లకే వచ్చి ప్రభుత్వ పథకాలు వలంటీర్లు, సచివాలయం సిబ్బంది అందిస్తున్నారని ఈర్ల అనసూర్య, ఈర్ల దుర్గ ఎమ్మెల్యే కాసుతో చెప్పారు. జన్మభూమి కమిటీలు మాకొద్దని...వలంటీర్ వ్యవ స్థే మాకు కావాలని ఎమ్మెల్యే కాసుతో అన్నా రు. ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ..బహుశ ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశంలోని మరే రాష్ట్రంలో లేవని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 95 శాతం పూర్తి చేశామని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే 70 వేల ఇళ్లకు వెళ్లానని, మరో 15వేల ఇళ్లకు వెళ్లాల్సి ఉందని, ఏ ఇంటికి వెళ్లిన ప్రభుత్వ పథకాల గురించి అడిగామే తప్పా ఓట్లు గురించి అడగలేదని, ప్రభుత్వం పనితీరుపై ప్రజల సంతృప్తికరంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా తాగునీటి పథకం దివంగత సీఎం కాసు బ్రహ్మానందరెడ్డి మాదినపాడులో ఏర్పాటు చేశారని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రూ.1.50కోట్లతో ప్రతి ఇంటికి తాగునీటిని పుష్కలంగా అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధి..సంక్షేమంతో పాటుగా మంచి పాలనాను ప్రజలు కోరుకున్నారని, ప్రజల కోరుకున్న విధంగా వలంటీర్, సచివాలయం వ్యవస్థను గ్రామాల్లోకి తీసుకువచ్చి ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరం అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, వైస్ ఎంపీపీ కందుల జాను, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ట్రిపుల్ ఐటీకి ముగ్గురు విద్యార్థుల ఎంపిక

మాచవరం: 2023–24 విద్యా సంవత్సరానికి గానూ మండలంలోని మోర్జంపాడు జెడ్పీ హైస్కూల్‌నకు చెందిన ముగ్గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం బి. పద్మాభాయి శుక్రవారం తెలిపారు. పాఠశాలకు చెందిన గొరిగె నవ్యశ్రీ (నూజివీడు), యారం లక్ష్మి గౌతమి (ఒంగోలు), మారం వెంకట వీర లక్ష్మి (నూజివీడు) క్యాంపస్‌లలో సీట్లు సాధించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పిడుగురాళ్ల: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు తెలిపారు. సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని కౌన్సిల్ సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన తెలియజేశారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో అందరికి వైద్యం



విజయపురిసౌత్: గ్రామీణుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పేదలకు వరమని మాచర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోటేశ్వరావు అన్నారు. శుక్రవారం మాచర్ల మండలంలోని పశువేముల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శివలీల 130 మంది రోగులను రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిన్నెర దేవదానం, పంచాయతీ కార్యదర్శి బాబులాల్, ఆశవర్కర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఉపకరణాల కోసం 143 మంది ఎంపిక

గురజాల : పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధులకు సంక్షేమ శాఖ, భారత ప్రభుత్వం సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు పరీక్షలు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 143 మంది ఉపకరణాలు అవసరమైనట్లు వైద్యులు గుర్తించారు. పుట్టుకతో మూగ, చెవిటి, వంటి విభిన్న ప్రతిభావంతులను గుర్తించి వారికి అవసరమైన ఉపకరణాలు అందించడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి చేతులమీదుగా భోజనం అందించారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ గబ్రూనాయక్, ఎంపీడీఓ ఆర్ ఫణికుమార్, కో ఆప్షన్ సభ్యుడు షేక్ పీర్ అహ్మద్, భవిత కేంద్రం ఐఈఆర్టీలు ఏ విజయలక్ష్మీ, ఝాన్సీరాణీ, సమగ్రశిక్ష పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ తదితరులున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ కౌలు రైతు కార్డులు

మాచవరం: అర్హులైన ప్రతి ఒక్కరికి కౌలు రైతు కార్డులు అందజేయడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారిణి కె.రామమ్మ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎం కిసాన్ ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్న రైతులు ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి గ్రామ వ్యవసాయాధికారులు, గ్రామ ఉద్యాన శాఖాధికారులను సంప్రదించి ఈకేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు. కౌలు రైతు కార్డులు కావాల్సిన రైతులు ఆయా గ్రామాల్లోని వీఆర్‌ఓలను సంప్రదించాలన్నారు. ఖరీఫ్‌లో చేపట్టాల్సిన పలు అంశాలను చర్చించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చౌదరి సింగరయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్, సభ్యులు గురవయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరావు, వీఏఏలు నర్సయ్య, కరుణకుమారి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై డ్రైవర్లకు కౌన్సెలింగ్

కారెంపూడి: స్కూల్ బస్‌ల డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ చాలా అప్రమత్తంగా డ్రైవ్ చేయాలని ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రమాదాలు సంభవిస్తాయని రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని కారెంపూడి సీఐ దార్ల జయకుమార్, ఎస్‌ఐ రామాంజనేయులు హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అధికారులు వాహన డ్రైవర్లకు శుక్రవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. బస్‌లో స్కూలు పిల్లలు ఉన్నారని వారి మీద ఎంతో మంది ప్రాణాలు పెట్టుకుని ఉన్నారనే విషయం మదిలో ఉండాలన్నారు. అదే విధంగా ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోవద్దని రోడ్డు భద్రతానియమాలను పాటించాలని హితవు పలికారు.

‘జగనన్న సురక్ష’ సద్వినియోగం చేసుకోవాలి


సర్టిఫికెట్‌ను అందజేస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, అధికారులు

దాచేపల్లి : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీపీఓ భాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెదగార్లపాడులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రజలకు పలు రకాల సర్టిఫికెట్లను అందజేశారు. కులం, ఆదాయం, రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులతో పాటుగా పలు సమస్యలు పరిష్కరం చూపేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని, ప్రభుత్వ అధికారులే నేరుగా ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని డీపీఓ భాస్కర్‌రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, సర్పంచ్‌లు కటికాల వరలక్ష్మీ, పుప్పాల శివ, ఉపసర్పంచ్ కర్పూరపు వెంకటకోటయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కోట కృష్ణ, తహసీల్దార్ టి. ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ శోభారాణి, నాయకులు ముత్యం చెన్నారెడ్డి, లింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బైరపోగు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం కోసమే జగనన్న సురక్ష

పాలువాయి(రెంటచింతల): రాష్ట్ర ప్రజలకు సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందజేసి వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని పాలువాయి గ్రామంలో సర్పంచ్ మందలపు విజయలక్ష్మి లచ్చిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు క్షేత్రస్థాయిలోనే వారికి అవసరమైన కులం, ఆదాయం, రైస్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు తదితర ధృవీకరణ పత్రాలను ఉచితంగా అందజేయడానికి జగనన్న సురక్ష కార్యక్రమం సీఎం జగన్ ప్రారంభించినట్లు తెలిపారు. సీఎం వైస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించిన ఈ విప్లవాత్మకమైన కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్రజలకు ఉచితంగా 11 రకాల సేవలను అందించడంతో పాటు వారి సమస్యలు తెలుసుకుని వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ రకాల సేవలకోసం, పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న 227 మంది లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమలో సర్పంచ్ మందలపు విజయలక్ష్మి లచ్చిరెడ్డి, తహసీల్దార్ కట్టేకోట పుల్లారావు, ఏఓ బోయపాటి బ్రహ్మారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి, ఈఓపీఆర్డీ సీహెచ్ రామచంద్రరావు, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ కొత్తా నరేంద్రారెడ్డి, కార్యదర్శి పల్లా రామకృష్ణ, ఎంపీటీసీ గుంటా ముక్కంటేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు మందలపు హనిమిరెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

మిరియాలలో జగనన్న సురక్ష గ్రామ సభ

కారెంపూడి: మండలంలోని మిరియాల గ్రామంలో జగనన్న సురక్ష గ్రామ సభను అధికారులు శుక్రవారం నిర్వహించారు. గ్రామ సభలో తహసీల్దార్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో దాఖలైన ప్రతి అర్జీని తక్షణమే పరిష్కారం చేస్తున్నామన్నారు. ప్రజలకు 11 రకాల సేవలను వారి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉదయం గ్రామ సభ నిర్వహించి అనంతరం వివిధ డెస్కుల ద్వారా వచ్చిన అర్జీలను పరిష్కారం తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు పరిష్కారం చేశారు. మంజూరు చేసిన ధ్రువీకరణ పత్రాలను వెంటనే పంపిణీ చేశారు. మొత్తం 346 అర్జీలు రాగా వాటిలో 302 అర్జీలను అధికారులు పరిష్కారం చేశారు. కౌలు రైతు కార్డులు, ఉపాధి హామీ జాబ్ కార్డులు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు అందులో ఉన్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల ఏడుకొండలు, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ దారెడ్డి ప్రభాకరరెడ్డి, ఎంపీటీసీ కొమ్మిరెడ్డి ఎర్రగురవారెడ్డి, ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్డీ పి సత్యప్రసాద్, గ్రామ సచివాలయ కన్వీనర్ రాజశేఖరరెడ్డి , గ్రామ సచివాలయ, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగననన్న సురక్ష

దుర్గి: కొన్ని సాంకేతిక, ఇతర కారణాల వల్ల ప్రభుత్వం అందజేస్తున్న పలు ధ్రువపత్రాలను పొందని ప్రజలకు చక్కటి పరిష్కార వేదిక జగనన్న సురక్ష కార్యక్రమమని ఎంపీపీ ఏసూరి సాయి శంకర్ అన్నారు. శుక్రవారం కోలగుట్లలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ సీఎం జగన్ చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం రమేష్ కుమార్, ఎంపీడీఓ కె సమతా వాణి, ఎంపీటీసీ నక్క ఆదినారాయణ, ఏఓ వై అమీర్‌రెడ్డి, ఎపీఓ జి వెంకటేశ్వరరావు, పీఆర్‌ఏఈ వెలుగొండారెడ్డి, సచివాలయ వాలంటరీ విభాగా ఎంఎల్‌ఓ తోట కూర శంకర, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఓడిపోతామనే భయంతోనే నీచ రాజకీయాలు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి


వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : ఓడిపోతామనే భయంతోనే చంద్రబాబు, పవన్ కల్యాణ్ వలంటీర్లపై నీచంగా మాట్లాడుతున్నారని, వలంటీర్లలో ఆడపిల్లలు కూడా ఉన్నారని అదైనా తెలుసుకోకుండా కించపరిచేలా...అవమానపరిచేలా మాట్లాడడం సిగ్గుచేటని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాదినపాడు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన సభలో వలంటీర్లు, సచివాలయం సిబ్బందిని ఎమ్మెల్యే కాసు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ... ఎక్కడో ఆడపిల్లలు తప్పిపోతే దానికి వలంటీర్లే కారణ మని పవన్ కల్యాణ్ మాట్లాడడం దుర్మార్గమని, ఇంతకన్నా సిగ్గుమాలిన మాటలు సమాజంలో ఉండవని ఎమ్మెల్యే కాసు ధ్వజమెత్తారు. వలంటీర్ల సేవలను గ్రామాల్లోని టీడీపీ నాయకులే మెచ్చుకుంటున్నారని, ఏసీ రూమ్‌ల్లో కుర్చోని కొంతమంది చేతకాని టీడీపీకి దద్దమ్మ నాయకులు నోటికి ఇష్టంవచ్చినట్లు మాట్లాడడం హేయమన చర్య అని ఆయన మండిపడ్డారు. ప్రజలారా ఒక్కటి గుర్తు పెట్టుకొండి మరో 9 నెలల్లో ఎన్నికలు ఉన్నాయి..ఆ ఎన్నికల్లో మంచి పనులు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఈప్రభుత్వంపై, ప్రజలకు సేవ చేస్తున్న వలంటీర్ల పట్ల కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న టీడీపీ నాయకుల చెంప చెల్లుమనిపించేలా వైఎస్సార్‌సీపీ జెండాను రెపరెపలాడించాలని ఎమ్మెల్యే కాసు పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా వలంటీర్ల పనితీరుపై త్వరలో సర్వే చేయిస్తానని, వలంటీర్లు కావాలో..వద్దో ప్రజల తేల్చేకుంటారని, ప్రజలే న్యాయనిర్ణేతలని, ప్రజల కోసం పనిచేసే వలంటీర్, సచివాలయం వ్యవస్థల పనితీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తామని ఎమ్మెల్యే కాసు చెప్పారు.

కనక దుర్గమ్మకు ఆషాఢ మాస బోనాలు


ప్రత్యేక అలంకరణలో కనకదుర్గ అమ్మవారు


అమ్మవారికి బోనాలను తీసుకుని వస్తున్న మహిళలు

పిడుగురాళ్ల: పట్టణంలోని కనక దుర్గ అమ్మవారికి ఆషాఢ మాస బోనాలను మహిళలు మెయిన్ సెంటర్‌లో బోనాలను తీసుకుని వచ్చి అమ్మవారికి సమర్పించారు. ఆలయ పూజారి అమ్మవారికి విశేష ద్రవ్యాలతో పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయానికి హాజరైన మహిళా భక్తులు అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

రోటరీ క్లబ్ 22వ కార్యవర్గ ప్రమాణ స్వీకారం


నూతన కార్యవర్గ సభ్యులు

పిడుగురాళ్ల: పట్టణంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కల్యాణ మండపంలో రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల లైమ్ సిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, ఐపీడీజీ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ ఇక్కుర్తి శంకర్‌లు హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు క్లబ్‌ను అభివృద్ధి చేయాలని, అదేవిధంగా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించి క్లబ్‌ను ముందుకు నడిపించాలని ఆయన తెలియజేశారు. నూతన ప్రెసిడెంట్‌గా ఆత్మకూరి గురవయ్య, సెక్రటరీగా కొత్త రవి, ట్రెజరర్‌గా జోకా బ్రహ్మంలను తాళ్ల రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన సభ్యులుగా నీరుమళ్ల రాజేష్, కొత్త హనుమంత రావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు భవనాశి యల్లారావు, కాకుమాను శ్రీనివాసు, కోట రమేష్, డాక్టర్ పి. విష్ణుబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తాం

స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శ్రీరామచంద్రమూర్తి


అన్ని రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడుతున్న ఎన్నికల ప్రత్యేక అధికారి

మాచర్ల రూరల్: ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు పై రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలు, సలహాలు అందించాలని ఎన్నికల ఓటర్ల నమోదు అధికారి, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ ఎ శ్రీరామచంద్రమూర్తి కోరారు. శుక్రవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో ఓటర్ల జాబితా పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు ఈ నెల 21 నుంచి వచ్చే నెల 28 వరకు ఇంటింటికి బూత్ లెవల్ అధికారులు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో మరణించిన వారిని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారిని, ఒక్కరికి రెండు ఓట్లు ఉన్న వారిని గుర్తించి పేర్లు తొలగించనున్నట్లు తెలిపారు. 18సం''రాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజక వర్గ బూత్ కమిటీ కన్వీనర్ కుర్రా వెంకటేశ్వర్లు, టీడీపీ, బీజేపీ, బీఎస్పీ, కాంగ్రెస్ నాయకులు కె శివారెడ్డి, దుర్గారావు, నాసరయ్య, సైదులు, మస్తాన్, తహసీల్దార్లు మహమ్మద్ హుస్సేన్, రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.